# కళ్లెదుటే అద్భుత అభివృద్ధి

- మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలి
- ఎవుసాన్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి
- డివిజన్ ప్రజలు అడక్కుండానే అన్నీ చేశా..
- 'దొంతి' ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు
- మార్పు వద్దు.. అభివృద్ధికి ఆటంకం వద్దేవద్దు..
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ఎమ్మెల్యే దంపతుల ఇంటింటా ప్రచారం



నాగారంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి-స్వప్న దంపతులు

నెక్కొండ, నవంబర్ 27: ప్రజలు, ప్రతిపక్ష నేతలు తనను అడగకుండానే నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలోకి తీసుకెళ్లానని, కళ్లెదుటే కనిపిస్తున్న అద్భుత అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నాగారంలో సుదర్శన్‌రెడ్డి-స్వప్న దంపతులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న స్వగ్రామంలో పెద్దికి అపూర్వ స్వాగతం లభించింది. అలాగే, నక్కలగుట్టతండా, చిన్నకొర్పోలు, చెరువుముందటితండా, గుండ్రపల్లి, మడిపెల్లి, కస్నాతండా, పెద్దకొర్పోలు, వెంకటేనాయక్‌తండా, నెక్కొండతండా, నెక్కొండలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి ప్రజలు నాగారం-ఇంటికన్నె గ్రామాల మధ్య, పెద్దకొర్పోలు-చిన్నకొర్పోలు గ్రామాల మధ్య వట్టెవాగుపై చెక్‌డ్యామ్, బ్రిడ్జి, రోడ్డు నిర్మించాలని కోరుతున్నా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని విమర్శించారు. తాను సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావును ఒప్పించి వట్టెవాగుపై రెండుచోట్ల చెక్‌డ్యామ్‌లు, బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులు తెచ్చానని గుర్తుచేశారు. పెద్దకొర్పోలులో అన్నదాతలు ధాన్యం నిల్వ చేసుకునేందుకు భారీ గోదాములు నిర్మించుకున్నామన్నారు. కలలో ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని మెడికల్ కాలేజీ మంజూరు చేయించానని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని వివరించారు.

**ఆడబిడ్డగా ఆశీర్వదించండి..**

నాగారం గ్రామమంతా ఒక్కతాటిపైకి వచ్చి రాజకీయాలకతీతంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న కోరారు. నాగారం ఆడబిడ్డగా తాను ఎమ్మెల్యే పెద్ది సహకారంతో గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, తాటిపెల్లి శివకుమార్, పీపీ అబ్దుల్ నబీ, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సూరం రాజిరెడ్డి, గుంటుక సోమయ్య, సర్పంచ్‌లు జల్లె సుదర్శన్, వెంకట్‌రెడ్డి, బోంపెల్లి రాజేశ్వర్‌రావు, మహబూబ్‌పాషా, రవి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మెండ వెంకన్న, సొసైటీ డైరెక్టర్ రాంచందర్ పాల్గొన్నారు.

**అభివృద్ధిని కొనసాగించాలి**

చెన్నారావుపేట: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధిని కొనసాగించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. క్లస్టర్ బాధ్యుడు జక్క అశోక్ ఆధ్వర్యంలో సోమవారం సూర్యపేటతండాకు చెందిన వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ది సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమంతోపాటు అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల్లో నాయకులు, కార్యకర్తలు ఖాళీ అవుతున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు తిరుగులేని ఆధిక్యం అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధరావత్ శ్రీను, సర్పంచ్ కిషన్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు. నెక్కొండ బొల్లాయి కూడలిలో ఎమ్మెల్యే ప్రచారం చేశారు. అనంతరం నెక్కొండతోపాటు పలు గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.



గుండ్రపల్లిలో విల్లు ఎక్కుపెడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



అధికారులతో సమీక్షిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

## సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**సమీక్షలో పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

సుబేదారి, నవంబర్ 27: కమిషనరేట్ పరిధిలో ఈ నెల 30న అధికారులు ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వర్తించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశించారు. కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ఆయన అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సామగ్రిని తిరిగి స్ట్రాంగ్ రూంలకు సక్రమంగా చేరవేసే వరకూ ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో స్థానిక పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, అల్లర్లు సృష్టించే వారిపై నజర్ పెట్టాలన్నారు. కోడ్‌ను ఉల్లంఘిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. ఓటర్లకు భరోసా కల్పించాలన్నారు. సమీక్షలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, సీతారాం, అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

## కనులపండువగా లక్ష దీపోత్సవం

హనుమకొండచౌరస్తా: రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా స్వామికి 1620 మంది భక్తులు సామూహిక రుద్రాభిషేకం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. సాయంత్రం లక్ష దీపోత్సవ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నెమలి, హంస, లింగాకృతం-స్వస్తిక్ దీపాకృతుల్లో దీపాలు వెలిగించారు. సీపీ అంబర్‌కిశోర్ ఝా, పరమశివభక్తుడు మాడిశెట్టి సాంబయ్య హాజరై జ్యోతి వెలిగించి లక్షదీపోత్సవాన్ని ప్రారంభించారు. సీపీ సాయంత్రం పంచామృతాభిషేకం నిర్వహించుకున్నారు. దేవాదాయ శాఖ పరిశీలకులు సంజీవరెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, మణికంఠశర్మ, సందీప్‌శర్మ, ప్రణవ్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**ప్రతి అధికారికి 10 నుంచి 15 పోలింగ్ కేంద్రాల కేటాయింపు**

- పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరం వరకు పోస్టర్లు ఉండొద్దు
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ
- 48 గంటల ముందు నుంచే 144 సెక్షన్ అమలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఎల్‌బీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణితో కలిసి ఆమె పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. శిక్షణ, సామగ్రి, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో పోలింగ్‌కు ముందు, తర్వాత చేయాల్సిన, చేయకూడని పనులపై చెక్ లిస్ట్ హ్యాండ్ బుక్‌లను పంపిణీ చేస్తామన్నారు. కనీసం మూడుసార్లు పోలింగ్ స్టేషన్లకు వెళ్లి సౌకర్యాలు చూసుకోవాలన్నారు. మంగళవారం సాయంత్రం వరకు వీల్‌చైర్లు చేరేలా చూడాలన్నారు. ప్రతి సెక్టోరల్ అధికారికి 10 నుంచి 15 పోలింగ్ కేంద్రాలను కేటాయించామన్నారు. కనీస వసతులు ఉన్నట్లు సెక్టోరల్ అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరం వరకు రాజకీయ పార్టీల రాతలు, పోస్టర్లు ఉండొద్దన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి సకాలంలో ఈవీఎం, వీవీ ప్యాట్లు పోలింగ్ కేంద్రాలకు చేరాలన్నారు. 30న ఉదయం 4 గంటల వరకు ఈవీఎం, వీవీ ప్యాట్లు పోలింగ్ కేంద్రాలకు చేరాలన్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై మాస్టర్ ట్రైనీ కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఎన్నికల నోడల్ అధికారులు సంపత్‌రావు, వాసంతి, బాలకృష్ణ పాల్గొన్నారు.

**ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు**

స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా, కేంద్ర ఎన్నికల సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు ఎస్ షణ్ముగరాజన్, రాజేశ్‌కుమార్, అమిత్ ప్రతాప్‌సింగ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, బహిరంగ సభలపై నిషేధమన్నారు. అలాగే, సైలెంట్ పీరియడ్‌లో టీవీ, సోషల్ మీడియా అనుమతులు లేవన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎంసీసీ ఉల్లంఘన జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు. ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌టీ బృందాలకు తోడుగా ప్రతి మండలంలో ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ బృందాలను నియమించామన్నారు. 24 గంటలు షిఫ్టుల వారీగా గట్టి నిఘా ఉంటుందన్నారు. ఫంక్షన్ హాళ్లలో ఎక్కువగా వివాహాలు జరుగుతున్న దృష్ట్యా నోడల్ అధికారులు, పోలీసులు సమన్వయంతో తనిఖీ చేయాలన్నారు. అవసరమైతే లాడ్జింగ్, గెస్ట్ హౌస్‌ల్లో ఎలాంటి మద్యం నిల్వ ఉండకుండా తనిఖీ చేస్తామన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 86 రూట్లకు 76 సెక్టోరల్ అధికారుల ద్వారా పోలింగ్ బూత్‌లకు సకాలంలో సామగ్రి చేరేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచుతూ వారికి సహాయంగా 18 ఏళ్ల వయస్సులోపు 800 మంది విద్యార్థుల సేవలను వినియోగించు కుంటున్నట్లు తెలిపారు. వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తూ పటిష్ట బందోబస్తు నడుమ ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. కేంద్ర పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి తోడు ఇంటర్‌సెప్టర్, బ్లూకోర్ట్ వాహనాల ద్వారా జిల్లావ్యాప్తంగా అనునిత్యం నిఘా ఉంటుందన్నారు. ఆర్వోలు రిజ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణి సంబంధిత జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం నుంచి ప్రచారాలు బంద్: కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి (48 గంటల సైలెంట్ పీరియడ్) అన్ని రకాల ప్రచారాలు నిషేధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సాయంత్రం 5 గంటల నుంచి 30 సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరకరమైన, రాజకీయపరమైన ఎలాంటి బల్క్ ఎస్‌ఎంఎస్‌లను ప్రసారం చేయొద్దని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా అభ్యంతరకరమైన ఎస్‌ఎంఎస్‌లు, బల్క్ ఎస్‌ఎంఎస్‌లను పంపించొద్దని సూచించారు. ఎస్‌ఎంఎస్‌లను పంపితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల కమిషన్ ఆదేశాలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే, ఈ నెల 29, 30న పత్రికల్లో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీకి ముందస్తుగా జిల్లాకేంద్రంలోని ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ఫలితాల సర్వే వివరాలను వెల్లడించడం నిషేధమన్నారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Muluka Ashok S/o Lakshmaiah Resident of H.No. 6-71/3, Narsampet, Warangal by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ జిల్లా రిజిస్ట్రార్, నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ గారి పరిధిలోని, జిల్లా పరిషత్: వరంగల్ రూరల్. మండల పరిషత్: నర్సంపేట, మున్సిపాలిటీ: నర్సంపేట, రెవెన్యూ గ్రామం: నర్సంపేట, నర్సంపేట మున్సిపాలిటీ వార్డు నెంబర్:6లో ఇ.నెం. 6-71/3 గల నేల మట్టం వరకు శిథిలం చేయబడిన ఇంటి అడుగు ఖాళీస్థలము విస్తీర్ణం: 97 చ.గ.లు సరియగు, 81.10 చ.మీ. గల దానికి హద్దులు: ఉత్తరం: మున్సిపల్ సి.సి. రోడ్, దక్షిణం: ఎస్.కె. అఫ్జల్ గారి ఖాళీస్థలం, తూర్పు: పెంచాల రామారావు గారి ఖాళీస్థలం, పడమర: దొనికల యశోద గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Narsampet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to బైరి ప్రశాంతి W/o రాజేష్ Resident of శాయంపేట, వార్డు నెం.9లో 9-222/2, పరకాల, వరంగల్ రూరల్ by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ రూరల్ జిల్లా, మండలం శాయంపేట, గ్రామ పంచాయతీ శాయంపేట, మండల ప్రజాపరిషత్ శాయంపేట, జిల్లా ప్రజా పరిషత్ వరంగల్ రూరల్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ రూరల్ ఉప జిల్లా పరకాల ఏరియాకు చెందిన మౌజె శాయంపేట గ్రామ వార్డు నెం.9లో 9-222/2 నెంబరు గల ఇంటికి సంబంధించి విక్రయించిన నివాసప్లాటు విస్తీర్ణం: 483.88 చ.గ. లేక 404.620 చ.మీ.లు గల దానికి హద్దులు ఉత్తరం: రోడ్, దక్షిణం: తడక రవి గారి ప్లాటు, తూర్పు: మారెపల్లి రమేష్ గారి ప్లాటు, పడమర: కొండబత్తుల మురళి గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117